మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
సోమవారం | 21 | సెప్టెంబర్ | 2026 | పేజీలు : 12

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం



2వ పేజీలో

**- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైకాపా నుంచి టీడీపీలోకి 28 కుటుంబాలు చేరిక**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో జగన్నాధపురం నుంచి భారీ చేరికలు**

**కోటబొమ్మాళి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైకాపాను వీడి టీడీపీలో చేరుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు, సంతబొమ్మాళి మండలం జగన్నాధపురం పంచాయతీకి చెందిన 28 కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ పాలనలో జరుగుతున్న మార్పులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా గమనించిన ప్రజలు టీడీపీ వైపు వస్తున్నారని అన్నారు, జగన్నాధపురం మాజీ సర్పంచ్ పుక్కళ్ల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు మెండ అప్పారావు, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల టీడీపీ అధ్యక్షుడు సుగ్గు శాంతిస్వరూప్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టీడీపీ కుటుంబంలోకి చేరిన 28 కుటుంబాలకు స్వాగతం పలికారు. "పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. ఎలాంటి సమస్య వచ్చినా మీకు భరోసాగా నిలుస్తాం. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దాం" అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా

## సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్ లలో**

**పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ : జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయా ల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( Public Grievance Redressal system-PGRS )కార్యక్రమం" 2026 సెప్టెంబర్ 21 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్,

## భీమిలికి తాటిపూడి నీరు : గంటా

**అపార్ట్మెంట్లకు బల్క్ కనెక్షన్లు**

**భీమునిపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** భీమిలి తాగునీటి సమస్య పరిష్కారానికి తాటిపూడి నీటిని అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. భీమిలిలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఇళ్ల పట్టాల పంపిణీ కోసం వచ్చిన సీఎం చంద్రబాబు దృష్టికి విశాఖ నీటి ఎద్దడి విషయం తీసుకు వెళ్లామని.. తాగునీరు అందించడానికి శాశ్వత ప్రణాళిక రూపొందించినట్టు ఆయన చెప్పారని వెల్లడించారు. నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడానికి రూ. 1,845 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. నిర్ణీత రుసుం చెల్లించిన అపార్ట్మెంట్ లకు బల్క్ వాటర్ కనెక్షన్లు ఇవ్వనున్నామని ప్రకటించారు. మురికివాడలు, సుదూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తాగునీటి సమస్యను తీవ్రంగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారాలు



చేపడుతోందని వైసీపీ చేస్తున్న విమర్శలను కొట్టిపడేశారు. ఒక జీవిత కాల స్వప్నమైన సొంత ఇంటి పట్టా అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. ప్రభుత్వ షో చేస్తుందని వైసీపీ నాయకులు విమర్శ చేయడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

**ఒకటి తరువాయి**

ముందుకు సాగుతోందని తెలిపారు,చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదలు, వృద్ధులకు వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వైకాపాను వీడి టీడీపీలో చేరుతున్నామని పార్టీలోకి వచ్చిన 28 కుటుంబాల ప్రతినిధులు తెలిపారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అర్జాల బాలరాజు,అర్జాల అప్పలస్వామి,అర్జాల శివ,కోడ గురుమూర్తి,కోడ ధనరాజు,అడ్ల దాలయ్య,చోడిపల్లి ముసలయ్య,చోడిపల్లి,ధర్మారావు,పి. రామ్మూర్తి,గనగల్ల గురమ్మ,పుక్కళ్ల పొల్లమ్మ,కె. అప్పలస్వామి,భగవాన్ దాస్ చోడిపల్లి,కొడా గురుమూర్తి,అడ్ల లక్ష్మణరావు,కొమర రామారావు,మైలపల్లి లక్ష్మణరావు,ముట్టు లక్ష్మణరావు అనుపల్లి కామేశ్వరరావు,చోడిపల్లి రమారావు,సాహుకారి వెంకటరావు,అనుపల్లి కామరాజు,లండ సీతారాములు చోడిపల్లి యర్రయ్య,కె. ముసలయ్య,నైనమ్మ గంట ,వరది సత్యం, ఎం. నాయనమ్మ పార్టీలో చేరారు,

# సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**ఒకటి తరువాయి**

రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 సెప్టెంబర్ 21 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ తెలియచేశారు. గమనిక: 1) జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ .డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది. 2) నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది. 3) అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు , వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ ,మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధాస్థానంలో ఉన్నవని తెలియపరచడమైనది.

# ఇసుకతోటలో లారీ ఢీ కోని మహిళ మృతి



**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** విశాఖలోని ఇసుకతోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రవేశ ద్వారం సమీపంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రక్కన ప్రమాదం జరిగింది. పెట్రోల్ కోసం బంక్ వైపు వస్తున్న లారీ అక్కడున్న చింతాడ శ్రీదేవిని ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. నిత్యం లేబర్ కోసం వేచి ఉండే ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టీడీపీకి మాజీ ఎంపీపీ గోపీ బాబు రాజీనామా..!!



**ఆనందపురం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** పద్మనాభం మండలం మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు దంతులూరి గోపాలకృష్ణ మూర్తి రాజు (గోపీబాబు) తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పంపించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల టీడీపీతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటివరకు పార్టీలో తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు గోపాలకృష్ణ మూర్తి రాజు ధన్యవాదాలు తెలిపారు.

# పెందుర్తి లక్ష్మీనగర్ కాలనీలో వైభవంగా గణేష్ నవరాత్రులు

## భక్తులను అలరించిన భరతనాట్య ప్రదర్శన



**పెందుర్తి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** పెందుర్తి లక్ష్మీనగర్ కాలనీలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిం చబడు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కాలనీలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నిన్న సాయంత్రం ఏర్పాటు చేసిన భరతనాట్య సాంస్కృతిక కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారుల అద్భుత అభినయం, నృత్య ప్రదర్శన భక్తులలో ఎంతో ఆసక్తిని, భక్తిభావాన్ని రేకెత్తించింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం జరిగిన తీర్థప్రసాద వితరణలో భాగంగా భక్తులందరికీ స్వామివారి ప్రసాదంగా టిఫిన్ (ఫలహారం) అందజేశారు. భక్తులంతా లైన్లలో నిలబడి క్రమశిక్షణతో స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.కాలనీ ప్రెసిడెంట్ సరగడం రాము గారి ఆధ్వర్యంలో... లక్ష్మీనగర్ కమిటీ సభ్యులు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఈ నవరాత్రి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇంతటి ఘనమైన ఏర్పాట్లు చేయడం, కాలనీ ప్రజలందరినీ ఏకం చేస్తూ ఉత్సవాన్ని విజయవంతం చేయడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి ఆధ్యాత్మిక వేడుక తమ కాలనీలో జరగడం తమకెంతో ఆనందాన్ని ఇస్తోందని వారు తెలిపారు. అలాగే ఈరోజు జరిగినటువంటి హోమం కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓట్ల ప్రక్షాళన సర్ వలనే సాధ్యం

## సీపీఐ నేత వ్యాఖ్యలపై బీజేపీ నేత పరవాడ రవి కౌంటర్



**దేవరాపల్లి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) వలన ఓట్ల ప్రక్షాళన సాధ్యమైందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఆహార సలహా సంఘ సభ్యులు, మాజీ మండల ముద్రా యోజన కన్వీనర్, ప్రస్తుత ఎస్ఐఆర్ మండల ఇన్చార్జ్ అయిన పరవాడ రవి అన్నారు.ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, స్థానిక సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓట్ల చేరికలు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు మరియు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే ఒకటి మాత్రమే ఉంచే ప్రక్రియను ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లోని బీఎల్ఓలు, అన్ని పార్టీల బీఎల్ఏ-2 ల ద్వారా సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి తదుపరి నిర్ణయం తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.దీని వలన ఎన్నికల కమిషన్ కు శ్రమ తగ్గి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుందన్నారు.సాక్షి దినపత్రికలో 'సర్ పేరుతో ఓట్ల తొలగింపు తగదు' అంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఇకపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా అవలంబించడం గర్వకారణమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సర్ ప్రక్రియకు అన్ని పార్టీల బీఎల్ఏ-2లు, గ్రామ సచివా లయాల బీఎల్ఓలు సహకరి స్తున్నందుకు భారతీయ జనతా పార్టీ తరఫున అభినంది స్తున్నామని పరవాడ రవి పేర్కొన్నారు.

# హ్యూమన్ రైట్స్ వాచ్ జిల్లా సెక్రటరీగా వినయ్ ప్రసాద్ మచ్చ



**కూనవరం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** పోలవరం జిల్లా హ్యూమన్ రైట్స్ వాచ్ జిల్లా సెక్రటరీగా కూనవరం మండలానికి చెందిన మచ్చ వినయ్ ప్రసాద్ నియమితులయ్యారు. హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిస ఆదివారం వినయ్ ప్రసాద్‌ను జిల్లా సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా వినయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన న్యాయ సలహాలు అందించడంతో పాటు, చట్టాలు, హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా హ్యూమన్ రైట్స్ వాచ్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని వినయ్ ప్రసాద్ తెలిపారు.

# మాడుగుల మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి : టీడీపీ నాయకుల డిమాండ్



**వి.మాడుగుల , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలోని మాడుగుల మండలంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దీనివల్ల తాగు, సాగునీటి ఎద్దడి తలెత్తిందని స్థానిక టీడీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మాడుగులను కరువు మండలంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**నీటి వనరులు అడుగంటిపోవడం వల్ల సంక్షోభం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని తారకరామ, ఊరగడ్డ, గౌర్రెగడ్డ, పాలగడ్డ తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, వేసవి తాకిడి తీవ్రం కావడంతో నీటి వనరులు పూర్తిగా ఇంకిపోయాయని తెలిపారు. పెద్దేరు రిజర్వాయర్ నుంచి ఆకుమళ్ళకు కొంతవరకు సాగునీరు అందినప్పటికీ, ప్రస్తుత తరుణంలో వరి పంటల ఉడుపులకు (నాట్లకు) చుక్క నీరు కూడా అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

**పెరిగిన సాగు ఖర్చులు, ధాన్యం ధరల భారం**

మండలంలో నెలకొన్న కరువు పరిస్థితుల ప్రభావం నిత్యావసరాలు మరియు ధాన్యం ధరలపై తీవ్రంగా పడిందని నాయకులు వెల్లడించారు. గతంలో 77 కిలోల ధాన్యం ధర సుమారు రూ. 1,800 ఉండగా, ప్రస్తుతం కరువు కారణంగా ఉత్పత్తి పూర్తిగా పడిపోయి అదే ధాన్యం ధర రూ. 3,000 కు ఎగబాకిందని, దీంతో సామాన్యులు, రైతులు తీవ్ర ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని తెలిపారు.

**నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే చొరవ**

ఇదిలా ఉంటే, మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యులు (ఎమ్మెల్యే) బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక చొరవ తీసుకుని నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని నాయకులు ప్రశంసించారు. ఆయన కృషితో మాడుగులకు రూ. 50 కోట్లు, అలాగే మండలంలోని మిగతా పంచాయతీల అభివృద్ధికి మరో రూ. 10 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ నిధులతో మాడుగుల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రముఖ టీడీపీ నాయకులు పుప్పాల అప్పలరాజు, నందరపు సన్యాసిరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, ఉందూరు దేవుడు, లెక్కల కాశీబాబు, మరువాడ ఈశ్వరరావు తదితరులతో పాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బొత్స అనూషను కలిసిన వైసీపీ నేతలు..!



**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా బొత్స అనూష నియమితులైన నేపథ్యంలో ఆనందపురం మండలానికి చెందిన వైసీపీ నాయకులు ఆదివారం విజయనగరంలోని బొత్స క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు నేతృత్వంలో నాయకులు బొత్స అనూషకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడం, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయడంపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ భీమిలి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా యువ నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలను ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ ఆనందపురం మండల ఉపాధ్యక్షుడు శినగం దాము, పాండ్రంగి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భర్త అదృశ్యం పై భార్య పిర్యాదు

**భీమునిపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** వృత్తి నిర్వహణ లో భాగంగా సెలూన్ షాప్ కి వెళుతున్నానని తన చిన్నాన్న కు చెప్పి వెళ్లిన తన భర్త తిరిగి ఇంటికి రాకపోవడం తో ఆందోళన చెందిన భార్య పోలీసులకు పిర్యాదు చేసింది. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని జామి గ్రామం, భోగాపురం మండలం నకు చెందిన నేదూరి సురేష్(30) ఈ నెల 11 వతేది శుక్రవారం ఉదయం సుమారు 10 గంటలకు భీమిలి మండలం మజ్జివలస గ్రామం లోని తన చిన్నాన్న ఇంటి నుండి షాప్ కు వెళు తున్నానని చెప్పి వెళ్లిన సురేష్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో సురేష్ భార్య స్వాతి మరియు బంధువులు పరిసర ప్రాంతాల్లో, తెలిసిన ప్రదేశాల్లో వెతికినప్పటికీ సురేష్ ఆచూకీ లభించలేదు. ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమె భీమిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు భీమిలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. దివాకర్ యాదవ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు భీమిలి పోలీసులకు తెలియచేయాలని సీఐ కోరారు.



# సేవా దాతగా టీడీపీ నేత కడిమి నాగేశ్వరరావు

**బోయిలకింతాడ వినాయక ఉత్సవాలకు రూ.5000 విరాళం**



**దేవరాపల్లి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** తన సేవా గుణంతో, దాతృత్వంతో అందరి మన్ననలు పొందుతున్నారు దేవరాపల్లి మండల టీడీపీ నాయకులు కడిమి నాగేశ్వరరావు మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక అన్నసంతర్పణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత ఉత్సాహాన్ని ప్రోత్సహిస్తూ వినాయక వేడుకల నిర్వహణ కోసం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని స్వయంగా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కడిమి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వినాయక చవితి వేడుకలు ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ బాబు ఉచిత అనుమతులు, ప్రత్యేక సడలింపులు కల్పించారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు, గ్రామ యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కడిమి నాగేశ్వరరావు సేవా భావాన్ని అభినందించారు.

# దేవరాపల్లి మండల ఉద్యోగ విరామ పింఛన్దారుల సమావేశం - సమస్యలపై చర్చ



**దేవరాపల్లి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** మండలంలోని సత్యసాయి బాబా మందిరంలో దేవరాపల్లి మండల ఉద్యోగ విరామ పెన్షన్ దారులు సంఘం సమావేశం జరిగింది. మండల ఉద్యోగ విరామ పెన్షన్ దారులు సంఘం అధ్యక్షులు ఆదిరెడ్డి చిన్న కన్నాబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి, చోడవరం ఉప ఖజానా కార్యాలయ అకౌంటెంట్ ఆదిరెడ్డి ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పింఛన్దారులు ఎదుర్కొంటున్న సమస్యలు, పింఛన్ మంజూరులో జాప్యం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం, ప్రభుత్వ నూతన నిబంధనలపై పింఛన్దారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పరిష్కారం తెలియని పలు కీలక విషయాల గురించి సవివరంగా తెలియపరిచారు. అనంతరం మండల పింఛన్దారుల సంఘం తరపున ముఖ్యఅతిథి ఉమామహేశ్వర రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని పింఛన్దారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే పోలీస్ లక్ష్యం..
# భద్రతా ప్రమాణాలు పాటించకుంటే తప్పదు నష్టం

## వాహన పత్రాలు సక్రమంగా ఉండాలి : ఎస్ఐ సురేష్

**గూడెంకొత్తవీధి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** మండల పరిధిలో రహదారి ప్రమాదాల నివారణతో పాటు ప్రజల సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని జీకే వీధి సబ్ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలు, వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ఆదివారం రింతాడ సమీపంలోని రహదారిని పరిశీలించిన ఆయన, రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ప్రమాద నివారణ డ్రమ్ములను పరిశీలించి వాటికి రంగులు వేయించారు. ప్రమాదకర మలుపులు, ప్రాంతాలను గుర్తించి వాహనదారులు ముందుగానే అప్రమత్తం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించుకోవాలని, ముఖ్యంగా ప్రమాదకర ప్రాంతాలు, మలుపులు, జనావాస ప్రాంతాల్లో నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ఒక్క క్షణంలోనే అనుకోని ప్రమాదాలు జరిగే



అవకాశం ఉందని, ఒక ప్రమాదం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. వాహనదారులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా పనిచేస్తుందని తెలిపారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని కోరారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర అవసరమైన పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా వాహన రిజిస్ట్రేషన్ ఇతరుల పేర్లపై ఉండి వాహనాలను వినియోగిస్తున్న వారు



వారం రోజుల్లోగా వాహన పత్రాలను తమ పేర్లకు మార్చుకోవాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పత్రాలను మార్చుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను వినియోగిస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని, రహదారులపై ప్రమాదకర పరిస్థితులు కనిపించినప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. వాహనదారులు తొందరపాటు, నిర్లక్ష్యానికి తావివ్వకుండా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం




**విజయనగరం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, ముసిరాం గ్రామం లో రామాలయం వద్ద ఆదివారశీ ఉచిత కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు మరియు శ్రీ సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి మేనేజ్మెంట్ ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొశీప వెంకట రావు, వైస్ చైర్మన్ ఎస్. అర్జున్, ట్రస్ట్ సభ్యులు సింగంపల్లి వెంకట రమణ, సింగంపల్లి రామారావు, సింగంపల్లి సురేష్ (ఆప్టిమెట్రిస్టు) శ్రీ సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి , చింతల గోవింద, సిహెచ్. వరహాలు (శంకర్ ఫౌండేషన్), పాల్గొన్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరశీ లో 54 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఐ డ్రాప్స్ అందించడమైనది. అలాగే 24 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని గ్రామ సర్పంచ్ , స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా. జాన్, కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ అమృత ఇతర వైద్య సిబ్బంది యూత్ పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ వేదికపై జిష్ణు ఆర్యన్ తొలి ప్రసంగం




**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మనవడు, తొమ్మిదేళ్ల గంటా జిష్ణు ఆర్యన్ ఆక్స్‌ఫర్డ్‌లో జరిగిన అంతర్జాతీయ ప్రసంగ వేదికపై తొలిసారిగా ప్రసంగించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఇప్పటికే స్వర్ణ నిష్పత్తిలోని 216 దశాంశ స్థానాలను ఒక నిమిషంలోపు గుర్తుచెప్పి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించిన జిష్ణు.. తాజాగా అంతర్జాతీయ వేదికపై తన ఆలోచనలను పంచుకున్నాడు. ఫుట్‌బాల్‌పై తనకున్న ఆసక్తిని ప్రస్తావిస్తూ జీవితంలో తమ దారిని తామే ఎంచుకోవాలని జిష్ణు సందేశమిచ్చాడు. ఎదురయ్యే ఓటములు, భయాలకు కుంగిపోకుండా మళ్లీ లేచి ముందుకు సాగాలని పేర్కొన్నాడు. పడిపోవడం, బాధపడటం సహజమేనని.. అయితే తిరిగి లేచి ముందుకు సాగడమే విజయానికి మార్గమని తన ప్రసంగం ద్వారా వివరించాడు. చిన్న వయసులోనే ఆత్మవిశ్వాసం, పట్టుదల, లక్ష్యసాధనపై తనదైన శైలిలో మాట్లాడి సభికుల దృష్టిని ఆకర్షించాడు. నారాయణ విద్యా సంస్థల సమూహం డైరెక్టర్లు గంటా రవితేజ, షరణి పొంగూరు దంపతుల కుమారుడైన జిష్ణు.. కుటుంబ నేపథ్యంతో పాటు తనకున్న ఆసక్తులు, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాడు. అతని తాత గంటా శ్రీనివాసరావు మాజీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, భీమిలి ఎమ్మెల్యేగా ఉన్నారు. మరో తాత పొంగూరు నారాయణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. తల్లి షరణితో కలిసి ఒకే అంతర్జాతీయ వేదికను పంచుకున్న జిష్ణు.. ‘మీరు ఎటు వెళ్తున్నారు?’ అనే ఇతివృత్తానికి అనుగుణంగా జీవితంలో తమ గమ్యాన్ని తామే నిర్ణయించుకునే ధైర్యం గురించి ప్రసంగించాడు. గిన్నిస్ ప్రపంచ రికార్డుతో ఇప్పటికే గుర్తింపు పొందిన ఈ బాలుడు.. ఆక్స్‌ఫర్డ్ వేదికపై తొలి ప్రసంగంతో తన ప్రస్థానంలో మరో మైలురాయిని నమోదు చేశాడు.

# వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి : మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్



**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్ పిలుపు నిచ్చారు. పెందుర్తి నియోజకవర్గం 77 వార్డు నమ్మి దొడ్డి జంక్షన్ లో ఆదివారం 77 వ వార్డు వై ఎస్ ఆర్ సీపి విస్తృతస్థాయి సమావేశం 77వ వార్డు వై ఎస్ ఆర్ సీపి అధ్యక్షుడు మద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతు వార్డు నాయకులు, కార్యకర్తలు చేసే ప్రతి ఉద్యమంలో ఆదినాయకత్వం మీకు తోడుగా ఉంటుందని తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వ పని తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో ప్రజలే తమ తీర్పు ను ఇస్తారని అన్నారు. ప్రజలకు చేసిన మంచి పనులు, కార్యకర్తలు ఐక్యత ప్రజలతో వున్న అనుబంధమే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి నిజమైన బలమని అన్నారు. మాజీ శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు మాట్లాడుతు ఈ సమావేశం నుండి స్థానిక సంస్థలు ఎన్నికలకు విజయ శంఖం పురిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు పార్టీ అభివృద్ధి గెలుపే లక్ష్యంగా పని చేసి విజయ బావుట ఎగురవేయాలని అన్నారు. రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యులు ఐ హెచ్ ఫరూకి మాట్లాడుతు ముందుగా సభకు విచ్చేసిన అందరికి ప్రత్యేక నమస్కారములు, సలాములు తెలియజేస్తు, ఈ రోజు ఇంత మంది ఈ సభకు విచ్చేశారు అంటే మద్ది శ్రీనివాసరావు కి ఎంత ప్రజా బలం ఉందో తెలుస్తోందన్నారు . చాలా మంది నిరుద్యోగులు నా ద్రుష్టి కి తెలియజేసింది, ఈ కూటమి ప్రభుత్వం లో చాలా మందికి ఉద్యోగాలు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రానున్న ప్రభుత్వం లో మాజీ మంత్రి గుడివాడ అమర్ నాద్ ఈ విషయంమైచొరవ తీసుకోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అందరికి సంతోషంగా ఉ ఒటుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిధులు, సభకు విచ్చేసిన వారు,ముస్లిం మైనారిటీ సోదరులు ఐ హెచ్ ఫరూకి ని శాలువా తో సత్కరించి మెమెంటో బహుకరించారు. కార్యక్రమంనకు ముందుగా స్వర్గీయ డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతి ని ప్రజల్వన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, గాజువాక నియోజకవర్గం వైసీపీ సమనవ్యయకర్త తిప్పల దేవన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, పైలా శ్రీనివాసరావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బి హేమంత్ కుమార్, ఎంపీ రెడ్డి, బట్టు పైడిరెడ్డి, బట్టు సతీష్ రెడ్డి, పిట్ట చిట్టిబాబు, సావడ అప్పల రెడ్డి, వాక అప్పలరెడ్డి, మద్ది సింహాచలం, పలికిల నాయుడు, మద్ది అప్పలనాయుడు, మద్ది అప్పారావు, మద్ది కనక, దాసరి తాతారావు, దాసరి అప్పాలరెడ్డి, దాసరి నగేష్, మనోహర్, పార్వతీ రావు, కర్రి అప్పారావు, కర్రి రెడ్డి, మద్ది నూకరాజు, ఎం డి అన్వర్,దావుద్, ముస్తఫా, నాసిర్, గాఫుర్, రంజాన్ అలీ, హైదర్ వలి, నల్ల రాజేష్, సురేష్,సుధాకర్,రాజేష్,నన్న,మదీనా, అదిల్ , సోనూ, పలికల త్రినాధ్, మారదా సోములు, మారాడా అప్పిరెడ్డి, వేంపాడ అప్పలరెడ్డి, వేంపాడ శ్రీను, ఆన్సర్ వలి, రషీద్, మదీనా,ఎం ఎ వల్లి, అక్కు నాయుడు, రాజు, ,నాయకులు, కార్యకర్తలు,స్థానిక యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో భారీ చేరికలు



**భీమునిపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ప్రజల నుంచి స్పందన పెరుగుతోంది. భీమిలి మండలం పెద్దనాగమయ్యపాలెం పంచాయతీ పరిధిలోని పాతపాలెం గ్రామంలో యువనేత సరగడ శివరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరాయి. జనసేన విశాఖ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ పంచకర్ల నాగసందీప్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సేవా స్ఫూర్తి, పార్టీ సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో ఉన్న విశ్వాసంతోనే పెద్ద సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. పాతపాలెం గ్రామంలో జనసేన బలోపేతానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. చేరికల కార్యక్రమం అనంతరం అవంతి కళాశాల నుంచి చిప్పాడ గ్రామం వరకు యువత, జనసైనికులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి నక్క శ్రీధర్ సభాధ్యక్షత వహించారు. జనసేన జిల్లా నాయకులు కృష్ణయ్య, మజ్జి శ్రీను, శ్రీకాంత్, 1వ వార్డు అధ్యక్షురాలు భువనేశ్వరి, 3వ వార్డు అధ్యక్షుడు అక్కరమని దివాకర్, 5వ వార్డు అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర నామినేటెడ్ డైరెక్టర్లు అనంతబాబు, బాలు, భీమిలి ఏఎంసీ డైరెక్టర్ పడగల గురునాయుడు, భీమిలి మండల ఉ పాధ్యక్షుడు పాపారావు, ప్రధాన కార్యదర్శి మూలకుద్ది శ్రీను, ముద్దాడ శ్రీను, అల్తి వెంకటేష్, నానాజీ, కొండబాబు, ఎర్రినాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్తి, సేవకు ప్రతీక పోతుల నాయుడు.. మజ్జి గౌరమ్మ యాత్రతో పాటు గణనాథుడికి రూ.10 వేల విరాళం

**దేవరాపల్లి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** భక్తి, సేవకు ప్రతీకగా నిలుస్తున్నారు దేవరాపల్లి మండలం ఎం.అలమండ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోతుల నాయుడు.గ్రామానికి చెందిన 100 కుటుంబాలను ఆయన తన సతీమణి కృష్ణవేణి తో కలిసి సొంత ఖర్చులతో పుణ్యక్షేత్ర యాత్రకు తీసుకెళ్లారు. ఒడిశా రాష్ట్రం రాయగడలో నాగావళి నది ఒడ్డున వెలసిన ప్రసిద్ధ శక్తిపీఠం మజ్జి గౌరమ్మ అమ్మవారిని వంద కుటుంబాల భక్తులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.యాత్రకు సంబంధించిన వాహన సౌకర్యం, భోజన వసతులన్నీ పోతుల నాయుడు దంపతులే స్వయంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. పోతుల నాయుడు సహాయ సహకారాలతో ఇప్పటివరకు చాలా పుణ్య తీర్థయాత్రలు చేసి భగవంతుడి సేవలో తరించామని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.అదేవిధంగా



గ్రామంలోని రామాలయంలో ఏర్పాటుచేసిన మహా గణనాథుని ఉత్సవ కమిటీకి పోతుల నాయుడు రూ.10 వేలను విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

# ప్రతిరోజూ 2 అంజీర్ పండ్లను తింటే ఏమవుతుందో తెలుసా ?

అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండు ప్రతిరోజూ ఓ రెండు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకుందాం.



# వినాయక ప్రసాదాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే

**లావేరు , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** వినాయక నవరాత్రులు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు బంటుపల్లి పంచాయతీ కంబలపేట గ్రామంలో ఈరోజు ఆదివారం వినాయక ప్రసాదాన్ని వడ్డించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసుకుని మొదటి పూజ వినాయక గణపతి నవరాత్రులను చేసుకుంటే ఆ గ్రామం పంటలతో సస్యశ్యామలంగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క చిన్న పెద్ద అందరు కూడా గణపతి నవరాత్రుల్లో పాలుపంచుకొని ఉంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటామని కొనియాడారు అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడైన తేజబాబు తదితరు నాయకులు పాల్గొన్నారు

# శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఎం జిల్లా కార్యదర్శి బోప్పెన కిరణ్



**కూనవరం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** కూనవరం మండలంలోఇటీవల మృతి చెందిన సీపీఎం పార్టీ కూనవరం మండల కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాసరావు కుటుంబాన్ని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ.. కర్నాటి శ్రీనివాసరావు పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించిన కార్యకర్తగా గుర్తింపు పొందారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరించడంలో, ప్రజలను సమీకరించడంలో శ్రీనివాసరావు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, బాబు బొర్రయ్య, పాయం సీతారామయ్య మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, విషాద సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రవితేజ, తాళ్లూరి శ్రీనివాసరావు, తెల్లం తమ్మయ్య, జోడే రాజు, గ్రామ శాఖ సభ్యులు కర్నాటి వెంకట రామారావు, అరవ శ్రీనివాసరావు, నారాయణరావు, రవీంద్ర, సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

## స్థానిక ఎన్నికల్లో సమన్వాయంతో పనిచేయాలని నిర్ణయం

**గూడెంకొత్తవీధి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** మండలంలో దేవరపల్లి పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షులు కుమ్మరి రామలింగం ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వ యంతో ముందుకు సాగాలని, అందరికీ సమన్యాయం జరిగేలా పనిచేయాలని సమావేశంలో సూచించారు. పంచాయతీ పరిధిలో పార్టీ బలోపేతం, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు తదితర అంశాలపై నాయకులు చర్చించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు పంచాయతీ పరిధిలోని మల్లికార్జునలు, ఈతరెబ్బలు, తోకచిలుక, బుగ్గిలోవ తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జీకే వీధి మీదుగా తీములబంద వరకు ఉన్న రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రహదారిని



మరమ్మతులు చేసి ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పెద్దపాడు, మెట్టగూడ, నక్కబంద గ్రామాలకు చెందిన పలువురు అర్హులైన ప్రజలకు ఇప్పటికీ ఓటరు గుర్తింపు కార్డులు అందలేదని గ్రామస్తులు నాయకులకు తెలిపారు. సమస్యను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు గుర్తింపు కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మచ్చల మత్యరాజు, మండల కార్యవర్గ సభ్యులు దేవరాజు ఉదయభాస్కర్, అణుగూరి రామారావు, కె. సతీష్‌బాబు, జే. బాబురావు, దేవరపల్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# కుప్పిలి శ్రీకాంత్ సేవలు ఆదర్శనీయం..!!



**ఆనందపురం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కూల్ ఫీజులు, పరీక్ష ఫీజులు కట్టడమే కాకుండా, సమాజంలోని ఆర్థిక ఇబ్బందులతో వివాహం చేసుకోలేకపోతున్న యువతుల కు పెళ్లి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న కుప్పిలి శ్రీకాంత్ సేవలు సమాజానికి ఆదర్శంగా ఉన్నాయని శ్రీకాంత్ సేవలు సమాజానికి గర్వకారణం అని కొనియాడుతూ శిష్టకరణం ఫౌండేషన్ ఇండియా ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి చీఫ్ అడ్వైజర్ మానాపురం మహాలక్ష్మి, ప్రముఖ సంఘ సేవకురాలు కీర్తి పట్నాయక్, గంధ్రెటి వెంకట శ్రీనివాసరావు,శేఖర్ మంత్రి శ్రీనివాసరావు, జయతి గోపి, గంగవరం గోపి, అమరం విశ్వేశ్వరరావు, గంధ్రెటి భాస్కరరావు, మానాపురం వాసు పట్నాయక్ పాల్గొన్నారు.



# కేజీబీవీ ఘటనలో బాధ్యులను గుర్తిస్తాం : గంటా



**భీమునిపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** కేజీబీవీ హైస్కూల్ లో నిద్రపోతున్న విద్యార్థినుల జుట్టు కత్తిరించిన ఘటనలో బాధ్యులని గుర్తిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం కేజీబీవీని సందర్శించిన ఆయన సంఘటన గురించి పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆరా తీశారు. పగడ్బందీ భద్రత ఉన్నందున బయట నుంచి ఎవరూ వచ్చే అవకాశం లేదని.. పాఠశాలలో ఉన్న వారే ఈ చర్యకు పాల్పడి ఉంటారనే ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. 4 రోజుల క్రితం చోటు చేసుకున్న విషయానికి ఇప్పుడు విస్తృత ప్రచారం కల్పించడం వెనుక ఎవరైనా ఉన్నారా అనే అంశాన్ని విచారిస్తున్నారు. సునిశితమైన విషయం కావడంతో విద్యార్థినులతో మాట్లాడి వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతిష్టాకరమైన విద్యా సంస్థలో ఇలాంటి సంఘటనలు సహించబోమని.. పాఠశాల విద్యార్థినులతో మాట్లాడి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలు ఆకతాయితనంగా చేశారా లేదా వేరే బలమైన కారణముందా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. కారకులు ఎవరు అనేది స్వచ్ఛందంగా చెబితే సమస్య కొలిక్కి వస్తుందని లేనిపక్షంలో సీసీ కెమెరాలు, వేలి ముద్రలు వంటి సాక్ష్యాల ఆధారంగా బాధ్యులని గుర్తిస్తామన్నారు. ఏపీసీ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ గంగాభవాని, సీఐ దివాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి యువత సన్మార్గంలో నడవాలి : డీఎస్పీ సి.హెచ్. వివేకానంద



**శ్రీకాకుళం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన “నో డ్రగ్స్ -- వికసిత్ భారత్” కార్యక్రమంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను శ్రీకాకుళం డీఎస్పీ సి. హెచ్. వివేకానంద ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత శారీరకంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోవడంతో పాటు చెడు మార్గాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకుని సన్మార్గంలో నడవాలని సూచించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, జోనల్ అడ్వైజర్ కోన ప్రకాష్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాలకొండ రాజు, సుగ్గురాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం కొరకు డబ్బులు కట్టి మోసపోయిన ఇద్దరి దంపతులు



**మల్కాపురం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** గాజువాక లో రామచంద్ర ఇన్స్టిట్యూట్లో ఉద్యోగం కొరకు డబ్బులు కట్టి విశాఖపట్నం నుంచి మలేషియా కి వెళ్లి అక్కడ మోసపోయిన ఇద్దరి దంపతులు వెంకటేశ్వరరావు మరియు పూజిత వీరిద్దరిని రామచంద్ర ఇన్స్టిట్యూట్ వారు ఎన్నో రకాలుగా మోసం చేసి వాళ్లకి ఎంతో అన్యాయం చేశారు ఇండియా నుంచి మలేషియాకి తీసుకువెళ్లి అక్కడ ఎయిర్ పోర్ట్ లో వదిలేసి వారిద్దరి దంపతుల్ని వేరే హోటల్ వారికి 1,50,000 రూపాయలకి వారిని మలేషియాలో అమ్మేయడం జరిగింది వారు ఇరువురి దంపతులు మలేషియాలో అక్కడి నుంచి బయటికి రాలేక అక్కడ పనిచేయలేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ ఎన్నో బాధలు పడుతూ ఇంక వారిని అక్కడ ఎవరూ ఆదుకునే వాళ్లే లేక వారు అక్కడ సూసైడ్ చేసుకుందామని కూడా అనుకున్నారు అలాంటి సమయంలో ఫేస్బుక్లో విశాఖపట్నం అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ అనే గ్రూప్ ని చూసి ఆ ఎకౌంట్లో ఎన్నో కార్మిక సమస్యలను ఎందరో మంది అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ యాజమాన్యాన్ని వీళ్లు ఆన్లైన్ ద్వారా సంప్రదించారు. యూనియన్ అధ్యక్షులు గుత్తుల మధుబాబు కి వారికున్న సమస్యలన్నీ తెలియజేశారు వారికి జరిగిన అన్యాయం మరియు అక్కడ పడుతున్న బాధలు తెలపడం జరిగింది విసిట్ వేసామైనా తీసుకువెళ్లి అక్కడ వేరే హోటల్ వారికి అమ్మేయడం వాళ్ళకి తగిలిన గాయాలు జరిగిన అన్యాయం మీద స్పందించి తక్షణమే ఆ రామచంద్ర ఇన్స్టిట్యూట్ అతనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి వాళ్ళ మలేషియా నుండి ఇండియాకి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది .

గవర్నమెంట్ కి లెటర్ రాసి అన్ని సోషల్ మీడియాలో వాళ్లకున్న ప్రాబ్లం ని పెద్దలందరికీ తెలియజేయడం జరిగింది మరియు సిపి గారి దృష్టికి కూడా వాళ్ళ సమస్యను తీసుకువెళ్లడం జరిగింది ప్రభుత్వం స్పందించే లోపు వాళ్ల సమస్యలు ఇంకా పెరుగుతున్నాయని తెలుసుకొని రంగంలోకి స్వయంగా యూనియన్ అధ్యక్షులు గుత్తుల మధుబాబు వారికున్న ఎన్జీవో నేషనల్ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ ఇరువురి దంపతులకు ఫ్లైట్ టికెట్స్ మరియు వాళ్ళకున్న వీసా ప్రాబ్లం కూడా పరిష్కరించేందుకు వారి తోటి ఎన్జీవోస్ తో మాట్లాడి మలేషియా కంట్రీలో కిషోర్ అనే వ్యక్తి ద్వారా గా వారిని ఆ హోటల్ నుంచి తప్పించి ఇండియన్ అంబాజీకి అప్ప చెప్పడం జరిగింది ఇండియన్ అంబాజీలో  లో కంప్లైంట్ పెట్టి వారి పాస్పోర్ట్ లో రప్పించి వీసా ఎక్స్పైరీ ఫైన్ కట్టి ఇండియాకి టికెట్లు వేసి ఇండియాకి రప్పించడం జరిగింది . అలాగే నేషనల్ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు మేఘన దుర్గ యూనియన్ జనరేటర్ సెక్రెటరీ మరియు ఎన్జీవో కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ప్రసన్న మరియు డాక్టర్ శిల్ప మరియు గంధం సాయి పలువురు స్నేహితుల ద్వారా టికెట్స్ కి సహాయం చేయడం జరిగింది. అలాగే రామచంద్ర ఇన్స్టిట్యూట్ ద్వారా ఈ వెంకటరమణ మరియు అతని భార్య పూజిత డెలివరీ జరిగిన అన్యాయం మీద వీరు రామచంద్ర ఇన్స్టిట్యూట్ కి ఎంత అయితే డబ్బులు కట్టారో సుమారు నాలుగున్నర లక్షలు 450,000 రూపాయలు మరియు వారికి జరిగిన నష్టానికి గల నష్టపరిహారం విశాఖపట్నం సిటీ కమిషనర్ చొరవ తీసుకొని వీరికి న్యాయం చేయాలి అని కోరుకుంటూ ఆ రామచంద్రా అనే వ్యక్తిపై ఇంకెవరిపై ఇలాంటి అన్యాయం చేయకుండా ఉండడానికి అతనిపై కేసు ఫైల్ చేసి అతనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని మీడియా పరంగా యూనియన్ అధ్యక్షులు గుత్తుల మధుబాబు కోరారు.

# రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ప్రజా బలం  ఉన్న నాయకులను ఎన్నుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పిలుపు

**గూడెంకొత్తవీధి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయంపై ఇప్పటికే నాయకులు దృష్టి సారించిన విషయం తెలిసిందే సీలేరు జెన్కో ఆడిటోరియంలో ఆదివారం 'మన ఊరు--మన జెండా' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చదరం మారిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జీకేవీధి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పీల రామకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మఠం శాంతకుమారి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకుని, కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్చార్జి పుట్టా గంగయ్య, ట్రైకార్ డైరెక్టర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడ



కృష్ణారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సల్లా రామకృష్ణ, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కె.వి. రమణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కదుల్లా శ్రీనివాసరావు, మైనారిటీ మోర్చా కార్యదర్శి పెనుమాక రవికుమార్, మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కేజీయా రాణి, ఎంపీటీసీ రిమాలి రాజేశ్వరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చదరం మారిబాబు, సీనియర్ నాయకులు బోండ్ల చిరంజీవి, కిముడు మోదీ, కొర్ర భాస్కర్, ప్రభాస్, ప్రసాద్, లకే రాము, మొట్టడం లక్ష్మణ్, ఎం. రామ్కిరణ్కుమార్, దుక్కెరి ప్రభాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ శాంతి దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** గాంధీ సెంటర్ బివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ .ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థల ఆధ్వర్యం లో ఆదివారం బుల్లయ్య కాలేజీ లో గల గాంధీ సెంటర్ సెమిన్సర్ హాల్ లో అంతర్ జాతియ శాంతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.తరువాత సర్వమత ప్రార్థన లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నగరం లో గల వివిధ మతాలకు చెందిన మత పెద్దలు హాజరయ్యారు. గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య వి బాలమోహన్ దాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫాదర్ బాల సౌరీ, ఎం ఎ రజాక్,   డాక్టర్ ఎం ఆదినారాయణ, ప్రజాహిత బ్రహ్మకుమారి సోదరి రామేశ్వరి , గురుద్వారా అధ్యక్షులు డాక్టర్ ఆనంద్  , ప్రజ్ఞానకుమార్, అబ్దుల్ మునీర్ ముషాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.  అభివృద్ధి చెందుతున్న భారత దేశం లో మతసామరస్యాన్ని కాపాడు కోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ,ప్రపంచ శాంతి స్టాపనకు దేశాలు సహకసరం తో పనిచేయాలని అందుకు ఐక్యరాజ్య సమితి మరంత చురుకుగా పనిచేయాలి అని అన్నారు. దేశాభివృద్ధి ప్రపంచం శాంతి పై ఆదారపడిఉందని వక్త లు అభిప్రాయ పడ్డారు . నిర్వహకు లు నరవ ప్రకాశ రావు మాటలాడుతూ ప్రపంచ శాంతి కి ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా హాజరయిన మత పెద్దల తో శాంతి ప్రతిజ్ఞ చెయించారు . కార్యక్రమం లో గాంధీ సెంటర్ కార్యదర్శి డాక్టర్ కె వి ఎస్ మూర్తి , హుస్సన్ ,చాట్లబాబురావు రెడ్డి .ఆచార్య చాంద్, చక్రధర రావు తది తరులు పాల్గొన్నారు

## కృష్ణాపురం గోశాలలో సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్న ఈవో దంపతులు





**సింహాచలం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు దంపతులు ఆదివారం సింహాచలం దేవస్థానం అనుబంధ ఆలయమైన కృష్ణాపురం గోశాల ప్రాంగణం లోని శ్రీ సూర్యనారాయణ స్వామివారి నీ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పూజలు నిర్వహించి, శ్రీ సూర్యనారాయణ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. అర్చకులు ఈవో దంపతులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాలపై కఠిన చర్యలు : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరిక

**అనకాపల్లి , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** జిల్లా వ్యాప్తంగా అనుమతి లేని బాణాసంచా తయారీ కేంద్రాలు, అక్రమ నిల్వలు మరియు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు:**

ఆకస్మిక తనిఖీలు: జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తమ పరిధిలోని బాణాసంచా తయారీ కేంద్రాలలో తక్షణమే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. అనుమతి పొందిన బాణాసంచా తయారీ కేంద్రాల భద్రతా ప్రమాణాలు పాటించాలి: తయారీ కేంద్రాల్లో అగ్నిమాపక నివారణ పరికరాలు, నీరు, ఇసుక వంటి భద్రతా ఏర్పాట్లు నిబంధనల ప్రకారం ఉన్నాయో లేదో



పరిశీలించాలి. అనధికార యూనిట్ల గుర్తింపు: పరిధిలో ఎలాంటి అనుమతి లేని బాణాసంచా తయారీ లేదా నిల్వ కేంద్రాలు పనిచేయకుండా క్షేత్రస్థాయిలో విచారించి, సరిచూసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**బాణాసంచా తయారీదారులకు మరియు వ్యాపారులకు సూచనలు:**

ప్రభుత్వ అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే నిర్ణీత పరిమితికి లోబడి తయారీ, నిల్వ జరపాలి. మైనర్లను, నైపుణ్యం లేని వారిని పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం. కేవలం శిక్షణ, అనుభవం ఉన్న వ్యక్తులతోనే పనులు చేయించాలి. నివాస ప్రాంతాలు, జనసమ్మర్ధం ఉన్న ప్రదేశాలలో బాణాసంచా తయారీ లేదా భారీ నిల్వలు పూర్తిగా నిషేధం. తయారీ ప్రదేశాల వద్ద విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉ



ండాలి; ఎలాంటి ధూమపానం లేదా మండే పదార్థాలను అనుమతించకూడదు. ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి: మీ పరిసర ప్రాంతాలలో అనుమతి లేకుండా బాణాసంచా తయారు చేస్తున్నా, అక్రమంగా నిల్వ ఉంచినా లేదా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. లేదా డయల్ 112 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరడమైనది.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసినవారే నిజమైన ప్రాణ దాతలు : విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్



**విజయనగరం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** విజయనగరం పట్టణం తేరపంత్ యువక్ పరిషత్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ లోని శ్రీ బాలాజీ టెక్స్ టైల్స్ మార్కెట్ లో సెప్టెంబర్ 20న మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, మాట్లాడుతూ – అత్యవసర వైద్యం, శస్త్ర చికిత్సల సమయంలో పేషెంట్ త్వరగా కోలుకునేందుకు రక్తం ఆవశ్యకత ఎక్కువగా అవసరం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలో రక్త నిల్వలు తగ్గడం కారణంగా అత్యవసర వైద్యం అందించేందుకు అవసరమైన రక్తాన్ని ఆసుపత్రులకు సరఫరా చేయడం కష్టంగా మారుతున్నదన్నారు. రక్తం అవసరాలను గుర్తించి యువకులు రక్తాన్ని అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. అత్యవసర వైద్య సేవల సమయంలో యువకులు అందించిన రక్తంతో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని యువకుల సేవలను జిల్లా ఎస్పీ శ్రీ ఎఆర్ దామోదర్ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరి కొంతమంది యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ మహోన్నత కార్యక్రమంలో రోటరీ క్లబ్, వస్త్ర వ్యాపారులు కూడా భాగస్వామ్యులు కావడం ప్రశంసనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో డా. ఎం.వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ అంచాలియా, తేరాపంత్ యువక్ పరిషత్ అధ్యక్షుడు రాజేష్ బైడ్, సెక్రటరీ వికాస్ దుగార్, క్యాంప్ కన్వీనర్ విశాల్ కుమార్ అంచాలియా మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# కళావేదికపై అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

## భక్తి, కళల సమ్మేళనంతో ఆకట్టుకున్న కళాకారులు




**సింహాచలం , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** సింహాచలం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కళావేదికపై నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. రాజమహేంద్రవరానికి చెందిన శ్రీ దుర్గ నృత్య కళానిలయం బృందం ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు భక్తి ప్రధానమైన నృత్యరూపకాలను సంప్రదాయ కూచిపూడి శైలిలో అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన నృత్య ప్రదర్శనలో కళాకారుల హావభావాలు, నృత్య భంగిమలు, లయబద్ధమైన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనకు భక్తులు, కళాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మన సంప్రదాయ కళలను పరిచయం చేసే ఉద్దేశంతో కళావేదికపై నిరంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విశాఖపట్నానికి చెందిన శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తన కచేరీ నిర్వహించారు. అన్నమయ్య సంకీర్తనలు, భక్తిగీతాలతో కళాకారులు భక్తులను భక్తిరసంలో ముంచెత్తారు.

## మహిళలూ ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!

ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగ్నెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగ్నెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసరమవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్‌ఎ కీలకమైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి.

## శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులు లో భాగంగా శ్రీ బాల గణపతి యూత్ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**గాజువాక , సెప్టెంబర్ 20 ( మనం న్యూస్ ) :** 65వార్డు బానోజీ తోట సంజీవగిరి కాలనీ లో బాల గణపతి యూత్ వారు భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ దొడ్డి రమణ, సంతోష్ కుమారి వారి చేతిల మీద అన్న సమారాధన ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా యూత్ వారు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని ప్రతి సంవత్సరం విఘ్నేశ్వర స్వామివారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారు. 21 రకాల పదార్థాలతో అన్న ప్రసాదాం నిర్వహించారు. సంజీవ గిరి కొలని చుట్టుపక్క ప్రాంతాలు భక్తులందరూ ఏ అన్న సమారాధనలో పాల్గొన్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపల్లా కోటేశ్వరరావు, గజిని, అనిల్ కుమార్, గజిని సంజీజ్, కడవల కిరణ్, హరి,శివ,సాయి ,రాజు,సందీప్,నాగరాజు,పవన్,మోహన్, ధనజయ మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు